# "తీరని కోరికలు - ఫలించని ఆశలు"

—సుధామిత్ర

"ఆ రోజు అమవాస్య"

"రాత్రి రెండు గంటలవుతుం దనుకుంటాను"

"నలువైపులా దట్టంగా చీకటి ఆవరించుకుని యుంది"

ఆకాశం మేఘావృతమై కారు మబ్బులు కమ్ముకరాగా, టపటప మని చినుకులు— టపటపలు చాల వంటూ గగనవీధినుంచి మేఘుడు గంభీరంగా గర్జనసాగిస్తున్నాడు. ఆ గర్జనలకు భయపడిన వరుణుడు కుండపోతగావర్షం కురిపిస్తున్నాడు ..... ఏం ప్రకృతివిలాసం. ఇప్పటి వరకూ శరీరాన్ని భగభగమండిం చిన వాతావరణం చల్లబడింది నిర్మ లంగాఉన్న నీలిమేఘాలు, ఆపైన దట్టమైన కారుమబ్బులు, చిటపట చినుకులు, ఆపైన దివిని, భువిని ఏకంచేస్తూ హోరుమంటూ కురు స్తున్న వాన కొంచం తగ్గుముఖం పట్టింది.

ఇంతలో—

"టెలిగ్రాం... టెలిగ్రాం..." అంటూ పిలిచాడు. పోస్ట్‌మెన్. హోరుమని వీస్తున్నగాలికి, వర్షపు చినుకులకు సరిగావినబడక అలాగే పడుకుంది హేమలత.

"సార్.. టెలిగ్రాం." అంటూ గట్టిగా అరిచాడు మరోకసారి. ఈ సారి ఎవరో పిలుస్తున్నారనుకుని తెలుసుకుని హేమలత కళ్ళు నలుపు కుని ప్రక్కనేపడుకున్న భర్త వేణును తట్టిలేపింది

అతను లేస్తూనే... ఏంటిలతా! ఇంత అర్ధరాత్రి వేళమత్తుగా నిద్ర ముంచుక వస్తూంటే లేపుతావేంటి అంటూ ఆమెను దగ్గరకు లాక్కో బోయాడు.

కాని,

అంతలోనే—

మళ్ళీ 'టెలిగ్రాం... టెలిగ్రాం ...' అన్నమాటలు వినబడ్డాయి. అబ్బ...అబ్బ...! మీరు ఎప్పుడూ ఇంతే! ఆ సంగతి తర్వాతా చూద్దాం కాని, ముందు పోస్ట్‌మెన్ వచ్చినట్టు వున్నాడు కొంచం చూడండి! ఓహో! పోస్ట్‌మెనా! ఇంత రాత్రి మనకు టెలిగ్రాం. ఏం వేదెవరణ్ణా అనుకుంటూ తలుపులు తీశాడు. సంతకంపెట్టి టెలిగ్రాం అందుకు న్నాడు.

అందులో ఇలావుంది.

'యుద్ధం సంభవించే పరిస్థితులు అగుపడుతున్నవి త్వరగా బయలు దేరి రాగలవు'

—మిలిటిరి కమాండర్.

అని వుంది ఆ టెలిగ్రాంలో.

హేమలతకు ఒక్కసారే 'షాక్' తగిలినంతపనైంది. ఆమె హంస నయనాలనుండి కన్నీళ్ళు ధారసా గాలి దుఃఖాన్ని ఆపుకోలేక భర్త ఒడిలో ఒదిగి 'యుద్ధానికిపోవద్దండీ ...యుద్ధానికి పోవద్దు' అంటూ చిన్నపిల్లలా మారాం చేయసాగింది వేణు ఇకచేసేది ఏమీలేక యుద్ధం కాగానే త్వరగా వస్తాను— వచ్చేట ప్పుడు నీకు మాంచిరవ్వల నెక్లేసు, కమ్మలు అన్నీ తెస్తాను లతా అంటూ బుజ్జగించి, ఆమె బుగ్గలపై చిటిక వేశాడు ఆ ఏడుపులో ఆమె ఎప్పుడు మగత నిద్రపోయిందో పాపం! ఆమెకే తెలియదు.

భాస్కరుణి లేత కిరణాలతో ప్రకృతి వికసిస్తుంది- వర్షంపడటం వలన కాబోలు పచ్చాని గడ్డి పరకల పై పడ్డ నీటిబిందువులు ఆ అరుణ కిరణాలు సోకటంతో గులాబీలు గుభాళంపుతో, అప్పుడే కురిసిన మంచు బిందువులా అందంగా, ఆక ర్షణీయంగా అగుపడుతున్నాయి.

ప్రక్కనున్న మల్లెపూలు, వెన కాలనున్న గులాబీలు వాటి సువా సనల్ని 'గుప్' మని గుబాళిస్తు న్నాయి. వీటికి తోడూ సంపెంగలు తమ నవ్వుల్ని . వెదజల్లుతున్నాయి

ప్రకృతి ఎంత అందంగావున్నా గులాబీలు తమ సువాసనల్ని వెద జల్లుతున్నా హేమలత మనస్సులో ఏదో ఒక భయం ఆవరించుకుని యుంది- ఆమె మనస్సు చిన్నబో యింది- 'వేణు యుద్ధానికి వెళ్ళ టానికి సంసిద్ధుడౌతున్నాడు-'

లతా... లతా...' అంటూ ఉద్రేకంతో పిలుస్తూ ఆమెను గట్టి గా వాటేసుకున్నాడు— పాపం! ఆ సమయంలో వేణుకు కూడా కళ్ళలో కన్నీరు నుడులు తిరు గుతూ క్రిందకు జారసాగాయి-

(తరువాయి 18వ పేజీలో

# తీరనికోరికలు-ఫలించని ఆశలు

(7వ పేజీ తరువాయి)

లతా! నేను యుద్ధానికి వెళ్తున్నాను, సైన్యంలో చేరిన ప్రతి యువకుడు శత్రురాజ్యంలో పోట్లాడి తన మాతృభూమిని రక్షించుకోవాలి! సర్వ ప్రజలకు సంపదలు చేకూరునట్లుగా చేసుకోవాలి! లేకపోయినచో శత్రురాజ్యాలు మనదేశాన్ని స్వాధీనం చేసుకున్న రోజున నీవు-నేను కలుసుకోలేము లతా అంటూ ఆమె మృదువైన నేత్రాల నుండి వస్తున్న కన్నీటిని తుడువ సాగాడు.

ఎమండీ! మీరు ఇక్కడనుండి వెళ్ళిపోతే నేను ఒంటరిగా ఎలా వుండగలను? ఎలా బ్రతకగలను? మీరు లేని ఈ ఇల్లు మసక మసగ్గా వుంటుంది. ఎప్పుడూ నీవే జ్ఞప్తికొస్తూంటావు. ఎలా వుండేదంటే! అందులో "స్త్రీకి పురుషుడు అండగా లేకపోతే ఈ లోకం ఎంత నీచంగా చూస్తుందో ..." అంటూ బావురుమని ఏడుస్తూ అతని పాదాలపై వాలిపోయింది లతా! "చదువుకున్న నీవే ఇలా విలపిస్తే ఎలా చెప్పు. మన మాతృభూమిని మనం మనం రక్షించుకోపోతే ఎవరు రక్షిస్తారు. ఎవరు కాపాడతారు". ఏది... ఏది... ఒక్కసారి నేను పోయేముందు నవ్వు...నవ్వుమరి. నవ్వి ఈ నవ్వులో నా నవ్వును శ్రుతిచేసి విరజాజిలా సుగంధాన్ని విరజిమ్మి" అన్నాడు.

ప్రకృతిలోని మార్పులకు మానివ హృదయం మయూర నృత్యం చేయటం సహజం. అయితే ఈ నృత్యానికి భౌగోళిక పరిస్థితులకు అవినాభావసంబంధం వుంది దుఃఖంలో మునిగి విచారాన్ని వెదజల్లుతున్న లత ఒడి పోయిన దానిలా ఒ పొడినవ్వు నవ్వి భర్తకు స్వాగతం పలికింది "మీరు వెళ్ళాక ఈ దీనురాలిపై కనికరం వుంటే ఒక వుత్తరం ముక్కన్నా వ్రాయండి" అని మాత్రం అనగలిగింది.

— — — —

"పోస్ట్"

ఆ పిలుపుతో హేమలత ఇవతలికి వచ్చి కవరు అందుకుంది ఒకవైపు సంతోషంతో మరొకవైపు భయంలోనూ ఆ కవరును చించింది.

డియర్ లతా!

ఈ వుత్తరాన్ని ఎలా మొదలు పెట్టాలో, అసలు ఏమి వ్రాయాలో నాకే అర్థం కావటంలేదు. బహుశా ఈ వుత్తరం నీకు అందే సరికల్లా నేను ఈ లోకం విడిచి వెళ్ళవచ్చు—ననుకుంటాను బహుశ నేను ఇక్కడకు చేరి వారం రోజులు కావొస్తుందనుకుంటాను వచ్చిన రెండవ రోజే శత్రురాజ్యానికి మనకు మహాభయంకరంగా యుద్ధం జరిగింది రేడియోలో యుద్ధం ఎలాజరుగుతున్న సంగతి వింటూనే వుంటావనుకుంటాను దానిగురించి వివరంగా చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను వాళ్ళు మాపై బాంబులు విసిరారు మేము వాళ్ళపై బాంబులు విసిరాము ఫైరింగ్ జరుగుతూనే వుంది. లతా...ల...తా ఆ ఫైరింగ్ ...ఆ ఫైరింగ్ ...లో నా ఒక కాలు ఒక చెయ్యి విరిగిపోయింది. నెత్తికి బలమైన గాయాలు తగిలా వి లతా... ఆ సమయంలో నా ప్రాణ మిత్రుడు రవి నన్ను చూచి వెంటనే ఆసుపత్రికి చేర్చాడు. మన గురించి కాలం నిలువదు కాబట్టి భూమి కంపించునట్లుగా దిన దినాభివృద్ధినొందుచున్న చంద్రునిలా మా యుద్ధం ఎక్కువగా సాగింది శత్రురాజ్యాలతో సరిసమానగా పోరు జరుగుతూనే వుంది నాకు ఇక్కడ హాస్పటల్‌లో ట్రీట్‌మెంట్ జరుగుతూనే వుంది. నెత్తికి బలమైన గాయాలు తగటం వలన కాబోలు డాక్టర్లు బ్రతికే అవకాశం లేదని చెప్పుచున్నారు.

లతా! నేను యుద్ధభూమినుండి తిరిగి వచ్చేటప్పుడు నీకు రవ్వల నెక్లసు కమ్మలు తెస్తానన్నాను కదూ! పంపిస్తాను లతా! నేను మరణించే సరికల్లా తప్పని సరిగా పంపిస్తాను మన పెళ్ళై మూడు నాళ్లైనా ముద్దుగా, ముచ్చటగా కాపరం సాగించలేదు అంతలోనే టెలిగ్రాం రావటం నేనుయుద్దానికి బయలుదేరటం మరణించటం ఒకేసారి జరుగుతున్నాయి. ఇవన్నీతలచుకుంటే నాకు ఒక కలలా అనిపిస్తుంది కాని... కాని...కలకాదు లతా...కల కాదు నిజం...నిజం

ఇక నేనుమరణించేముందు నాదొక చిన్నకోరిక నేనువచ్చేటప్పుడు నీవుఏమిటన్నావో బహుశా నీకుజ్ఞాప్తి యుండవచ్చుననుకుంటాను, అదేమిటంటావా! "స్త్రీకి పురుషుడు అండగా లేకపోతే ఈలోకం ఎంత నీచంగా చూస్తుందో మీకు తెలియదా!" అని అన్నావు కదూ! అందుకే నీకు ఒకరి అండకావాలి కాబట్టి ఒకమంచి సంస్కారవంతుడైన వాణ్ణి చూసుకొని పె...పె... పెళ్ళి చేసుకో లతా...పెళ్ళి చేసుకో! అసలు ఈ పదాలు ఎలాచెప్పాలో, చెప్పడానికి నేనెంత బాధపడుతున్నానో నీకు తెలియదు లతా! నీకు తెలియదు. ప్రతి స్త్రీకి తాను తల్లిని కావాలని పుట్టబోయే బిడ్డ తనచేతుల్లో పెరిగి పెద్దవాడై పేరుప్రతిష్టలు సంపాదించుకుని చలామణి అవుతున్న రోజున ఆమాతృ హృదయం సంతోషంతో పొంగిపొరలుతుంది కాని...కాని నీకోరిక తీర్చలేకపోయాను లతా... తీర్చలేకపోయాను.

[తరువాయి 22వ పుటలో]

# తీరనికోరికలు-ఫలించని ఆశలు

(18వ పేజీ తరువాయి)

పుట్టబోయే మన బాబును గొప్ప డాక్టర్ని చేసి సైనికులకు సేవ చేస్తూ నాలాంటి ఎంతో మందిని బ్రతికిస్తుండగా చూడాలను కున్నాను గొప్ప ఆశలు పెట్టుకున్నాను. ఆ ఆశలన్నీ గాలిలో కలసిపోయాయి. నేను కన్న కలలన్నీ కల్లలుగా మారి పోయాయి లతా

ఇక నేను ఎక్కువసేపు బ్రతుక లేననుకుంటాను అందు గురించి రెండుమాటల్లో ముగిస్తాను. నీవు మళ్ళీ పెళ్ళి చేసుకుని నీకోరికలు నా ఆశలు నెరవేరుస్తావనే ఆశతో...ఆశతో భగవంతున్ని ప్రార్థిస్తూ మ...మర...మరణిస్తాను.

ఇట్లు
నీ వేణు

ఉత్తరం చదివిన లత బొమ్మలా నిలుచుండి పోయింది.

అంతలోనే

టెలిగ్రాం...టెలిగ్రాం...అన్న పిలుపుతో అటువైపు తిరిగి చూసింది. వణుకుతున్న చేతులతో...భయంతో టెలిగ్రాం అందుకుంది.

యువర్ హస్బండ్ ఈజ్ ఫాస్‌డ్ అవే. బి అర్ సారీఫర్ యూ ఆపదులు చూస్తూనే "హా" అంటూ ఆమె పంచప్రాణాలు గాలిలో లీనమైపోయావి.

# వర్షర్తువు

...టి. గౌరిశంకర్

వర్షర్తువు వచ్చిందని
కర్షకుల హృదయాలు
హర్షంతో పులకించె
ఎండలకు మండి
ఎండిన ధరణి
గుండియలపై
చల్లని మబ్బులు
చల్లని జల్లులు కురిపించె
తొలకరి వాన
చినుకులు పడి
నేల వింత వాసనల
గుబాళించె
స్వాతి చినుకులకు
స్వాగతం పలకాలని
చాతక పక్షులు నిరీక్షించె
కొత్త ఆశలు రేకెత్త
గిత్తలు పరుగెత్తుచుండె
పొలాలకు పచ్చని రంగు
వేయాలని నలుదెసల
నీలి మబ్బులు నిండె
హాలికుల కలలన్నీ పండె
వేళ అరుదెంచె
దేశప్రజలకు ఆహారం సమకూర్చ
వర్షఋతువు అరుదెంచె

# ప్రకటన

మహారాజశ్రీ అనకాపల్లి
డి॥ మున్సబు కోర్టులో
O. P. 1/73

పుప్పాల క్రిష్ణవేణు వగైరాలు
పిటిషనర్లు
పుప్పాల ఆనందరాజా మోహనరావు వగైరాలు
రెస్పాండెంట్లు

యీ నెంబరులో 1వ పిటిషను భర్త యున్నూ 2 to 5 పిటిషనర్లు తండ్రిని అయిన శేటుపుప్పాల వెంచము కేశ్వరరావుగారికి రావలసిన పిటిషను మెడ్యూలు దాఖలా రు 5,666-00లు పిటిషనర్లు పొందుటకుగాను పై కోర్టులో సక్ససన్ సర్టిఫికేటు యిప్పించవలసినదిగా O. P దాఖలు చేసియున్నారు అందునుగురించి ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలు వున్న ఎడల 13-7-73 దీని పై కోర్టులో 10 గంటలుకు హాజరయి తెలియపర్చుకోనవలెను అని యిందుమూలముగా తెలియపర్చడమయినది.

శ్రీ తమ్మనగంగరాజు
పిటిషనర్లుతరపు అడ్వకేటు

# ప్రకటన

4వ ఎడిషనల్ జడ్జి
సిటిసివిల్ కోర్టు, సికింద్రాబాదు.
E. P. No. 33 of 1971
O. S. No. 23 of 1968

ఎం కె శ్యాంలాల్
—డిక్రీహోల్డర్ వర్సస్
పి ఆర్. ప్యాటి
—జడ్జిమెంటు డెటరు

బిల్డింగ్ నెం 46 సర్వే నెం 46 సర్వే నెం 10 చందులాల్ బౌలి, సి॥ రోడ్డు, సికింద్రాబాదు కంటోన్మెంటులోనున్నది తేది 26 జూన్ 1973 మంగళవారం ఉదయం 11 గంటలకు సికింద్రాబాదు కోర్టు ఆవరణలో బహిరంగ వేలమునకు అమ్మబడును.

కోర్టు నోటీసు బోర్డుమీద అతికించబడిన అమ్మక ప్రకటన నిబంధనల ననుసరించి అమ్మకం జరుగును

కె. ఆర్. కుప్పుస్వామి
అయ్యంగార్
డిక్రీహోల్డర్ వకీల్